
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 23 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 5



## బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసు మిస్టరీని చేదించిన పోలీసులు..




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఈ నెల పదిహేనవ తారీఖున పాలేరు రిజర్వాయర్ లో అనుమానాస్పదంగా మృతి చెందిన నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, అల్లూరు గ్రామానికి చెందిన, ప్రముఖ యూట్యూబర్, రచయిత, విమర్శకుడు బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసు మిస్టరీనీ కూసుమంచి పోలీసులు చేధించారు. ఈ సందర్భంగా ఈరోజు రూరల్ ఎసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రూరల్ ఎసిపి బిల్లా తిరుపతి రెడ్డి హత్య కేసు పూర్వాపరాలను వివరించారు, మృతుడు శ్రీనివాస్ అతని స్నేహితుడు మేకల వేణుమాధవ్ రెడ్డి మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలే హత్యకు దారితీసాయని, ఈ కేసులో నిందితులైన A1 మేకల వేణుమాధవ్ రెడ్డి, A2 పోకల కోటేశ్వరరావు, A3 షేక్ అబ్దుల్ హాఫీజ్, A4 యం.డి అజ్మత్ అలీ ఖాన్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును సాధించిన పోలీస్ సిబ్బందిని అభినందించారు.



# పట్టణ ప్రజలకు చక్కటి పాలన అందించండి...

- అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది... మంత్రి పొంగులేటి
- మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించిన పొంగులేటి



**సత్తుపల్లి ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్యానెల్ కైవసం చేసుకోగా, గెలుపొందిన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్పర్సన్ మహమ్మద్ రెహానా బేగం కమల్,బొంతు సుమలత, స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సమాచార శాఖ మంత్రి పొంగులేటిని ఖమ్మం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మున్సిపల్ చైర్పర్సన్,వైస్ చైర్పర్సన్ వారితోపాటు పాలకవర్గాన్ని పూలమాలలో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన తక్కువకాలంలోనే, ప్రజాదరణ ఉన్నదని, ప్రజలందరూ మిమ్మల్ని ఇష్టపడి, కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందుకున్నారు, కాబట్టి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కావాలని ఎన్నుకున్నారని అన్నారు. ప్రజలందరి కి ఉత్తమమైన కాంగ్రెస్ పాలన అందించి, అభివృద్ధి పథంలో సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, అభివృద్ధికి తోడుగా మేమందరము ఉన్నామని వారికి తెలియజేశారు. నమ్మకమైన పరిపాలన అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ లు,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

## ప్రజా పాలనలో ప్రజాధరణ పొందిన పార్టీ కాంగ్రెస్

- అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది
- ఉత్తమమైన పాలన అందించాలి మంత్రి పొంగులేటి
- మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించిన పొంగులేటి



**కల్లూరు ఫిబ్రవరి 22: ప్రజాజ్యోతి:** కల్లూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్యానెల్ కైవసం చేసుకోగా, గెలుపొందిన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్పర్సన్ ధారావత్ మోహన్ నాయక్, శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాలకవర్గాన్ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సమాచార శాఖ మంత్రి పొంగులేటిని ఖమ్మం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మున్సిపల్ చైర్పర్సన్,వైస్ చైర్పర్సన్ సహా నూతన పాలకవర్గాన్ని పూలమాలలో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన తక్కువకాలంలోనే, ప్రజాదరణ ఉన్నదని, ప్రజలందరూ మిమ్మల్ని ఇష్టపడి, కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందుకున్నారు, కాబట్టి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కావాలని ఎన్నుకున్నారని అన్నారు. ప్రజలందరి కి ఉత్తమమైన కాంగ్రెస్ పాలన అందించి, అభివృద్ధి పథంలో

మిగతా 2 లో...

## ఉత్తమ కవి గా వీరబాబు కు ఘన సన్మానం






**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని అనాసాగారం గ్రామానికి చెందిన ప్రజా కవి, మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబు ఘన సన్మానం పొందారు. ప్రపంచ తెలుగు కవుల దినోత్సవం సందర్భంగా విజయవాడ లో నిర్వహించిన సదస్సులో తన ప్రతిభ ను కనపరిచారు. దీంతో ఉత్తమ కవిగా నిర్వహాకులు ఘనంగా సన్మానించి అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఏపీ తెలుగు సాహిత్య అకాడమీ, సాంస్కృతిక చైర్మన్ ఆర్.డీ.విల్సన్, బాలా సాహిత్య వేత్త ఉమామహేశ్వరావు ల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత వీరబాబు మాట్లాడారు.... తనకు ఎన్నో అవార్డులు, సన్మానాలు జరిగినప్పటికీ, వెంకయ్య నాయుడు తన సాహిత్యం ను మెచ్చుకుని... భుజం తట్టి అభినందించటం చాలా సంతోషంగా ఉందన్నారు.

## మరమ్మతులకు నోచుకోని బోర్లకు మోక్షం....

- వేసవి తాపం పై ముందస్తు చర్యలు
- వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టిన బచ్చోడు
- గ్రామపంచాయతీ సర్పంచ్ నంది పాటి మల్లికార్జున్



**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 22 ( ప్రజాజ్యోతి ):** ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యం లో బచ్చోడు గ్రామంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు గ్రామపంచాయతీ సెక్రటరీ నిఖిల్, గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో మరమ్మతులకు నోచుకోని బోర్లకు మరమ్మతులు చేసి పునరుదించే కార్యక్రమం ప్రారంభించారు. గ్రామంలో

మిగతా 2 లో...

## మరమ్మతులకు నోచుకోని బోర్లకు మోక్షం




(మొదటి పేజీ తరువాయి... )

పనిచేయకుండా ఉన్న బోర్లను గుర్తించి మోటర్లు మరమ్మతులు చేయడం పైప్ లైన్లను సరి చేయడం నీటి ట్యాంకులకు శుభ్రపరచడం వంటి వేగంగా చేపడుతున్నారు. వేసవిలో తాగిన సమస్యలు తలెత్తకుండా ప్రతి కాలనీలో సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సెక్రటరీ నిఖిల్ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ చర్యలు హర్షణీయమైన గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. వేసవి ముందే తాగు నీటి సమస్యలపై దృష్టి సారించడం గ్రామ అభివృద్ధికి మంచి శుభ పరిణామం అని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించిన సర్పంచ్ మల్లికార్జున్.....** బచ్చోడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాల లక్ష్యంతో సర్పంచ్ మల్లికార్జున నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామం లో మౌలిక వసతులు అభివృద్ధి సరఫరా పారిశుద్ధ్యం రోడ్ల మరమ్మతులు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వేసవి తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించి మరమ్మతులకు నోచుకోని బోర్లకు పునరుద్ధరించడం నీటి ట్యాంకులను శుభ్రపరచడం వంటి చర్యలు చేపట్టడం గ్రామ అభివృద్ధికి ఆయన కట్టుబాటును చూపిస్తుంది. అలాగే గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చెత్త సేకరణ వ్యవస్థ వెలుగుదల పచ్చదనం పెంపు కోసం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేయడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పదంలో బచ్చోడు గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లాలని సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ సంకల్పతో పనిచేస్తుండటం బచ్చోడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా పాలనలో ప్రజాధరణ పొందిన పార్టీ కాంగ్రెస్



(మొదటి పేజీ తరువాయి... )

కల్లూరు పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, అభివృద్ధికి తోడుగా మేమందరము ఉన్నామని తెలియజేశారు. నమ్మకమైన పరిపాలన అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, కౌన్సిలర్ లు పెద్దబోయిన లక్ష్మీనారాయణ, ఉబ్బన రాంబాబు, ఖమ్మం పాటి రాధా వీరయ్య, బిరవల్లి మాధవ్ తానుతో మారోని పంతులు నాయక్, నాయకులు,అభిమానులు ఉన్నారు.

## అన్నప్రాస వేడుకల్లో పాలొన్న సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** బనిగండ్లపాడు గ్రామంలో ఆదివారం గూడూరు సత్య నారాయణ రెడ్డి రాజేశ్వరి ల ముద్దుల కుమారుడు కిరణ్ రామ్ రెడ్డి అన్న ప్రాసన వేడుకల్లో.వెంకటా పురం సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల కెమిస్ట్రీ ఎండ్ డగెస్ట్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి లక్ష్మీపురం సర్పంచ్ నాగిరెడ్డి చొప్ప కట్ల పాలెం సర్పంచ్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి .బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి శీలం అక్కి రెడ్డి . తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలి

- **టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వర రావు**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు, ఉద్యోగులకు హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని సంఘాలతో చర్చించి సమంజసమైన ఫిట్మెంట్ 2023 జులై 1 నుండి అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు ఎర్రుపాలెం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచర్ల శ్రీనివాసరావు నంద్రు వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు.

ఎర్రుపాలెం మండలం టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీనవోలు లో టిఎస్‌యూటిఎఫ్ మండల అధ్యక్షుడు కంచర శ్రీనివాసరావు గారి అధ్యక్షతన జరిగిన టిఎస్‌యూటిఎఫ్ మండల కమిటీ సమావేశానికి టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని తప్పుబట్టారు. 2024 మార్చి నుండి రిటైరైన ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, డిఎ వాయిదాలను విడుదల చేయాలని కోరారు.

నూతన రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనలను రూపొందించి డిఈఒ, డిప్యూటీ ఇఒ, ఎంఈఒ తదితర పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయడం ద్వారా విద్యా శాఖలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించాలని కోరారు.

ఆశ్రమ పాఠశాలల సిఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, గురుకులాల్లో ఉపాధ్యాయులపై బోధనేతర పనుల బారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

టెట్ మినహాయింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్హత మార్కులను తగ్గించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు.

ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం కుల గణన సర్వే రెమినేషన్ వెంటనే చెల్లించాలని 317 బాధితులకు న్యాయం చేయాలని, కేజిబివి, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు కనీస వేతన స్కేల్ ప్రకటించాలని, గురుకుల సమయసారిణి సవరించాలని, పెండింగ్ డిఏలు వెంటనే చెల్లించాలని, పిఆర్సి వెంటనే ప్రకటించాలని, ఉద్యోగంలో కొనసాగుటకు టెట్ ఉండాలనడం అసంబద్ధమని, జిఓ 25 ని సవరించి పిఎస్‌హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి భర్తీ చేయాలని, ప్రస్తుత ఉన్న ఎస్ఏ తెలుగు, హిందీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులు కామన్ సినియారిటీతో నింపాలని, ఆరోగ్య పథకంలో। ఉద్యోగి వాట నైష్పత్తికంగా ఉండాలని, బదిలీలు మరియు పదోన్నతులు వేసవి సెలవుల్లో చేపట్టాలని, గత పదోన్నతుల్లో లెఫ్ట్‌ఓవర్‌లో పదోన్నతి పొందిన వారి సర్వీసు తేది. 19.06.2024 నుండి లెక్కించాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని తీర్మాణాలను ప్రవేశపెట్టగా వాటిని విస్తృతంగా చర్చించి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినారు.

ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు నీలం సైదారావు మండల కార్యదర్శి జీవన్ నంద్రు పుల్లారావు సతీష్ కోశాధికారి వెంకటకృష్ణ సుధాకర్ సందీప్ శ్రీనివాసరావు దివి శ్రీను షేక్ కాజామొహిద్దిన్ నరసింహారావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను

- **రామన్నపాలెం సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి**




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామం నూతన సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి ఆకస్మికంగా గ్రామ పర్యటన చేసి గ్రామంలో ఉన్న సమస్యలపై స్వయంగా అన్ని వార్డులను పరిశీలించి ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకుంటున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామన్నపాలెం చరిత్రలోనే మొట్టమొదటి ఏకగ్రీవ మహిళా సర్పంచిగా ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజాసేవకు నేనెప్పుడూ ముందుంటానని గ్రామంలో ఏ సమస్య ఉన్న అనతికాలంలో నే పరిష్కరిస్తానని గ్రామ అభివృద్ధిలో నా శక్తివంచన లేకుండా పాటు పడతానని గ్రామాభివృద్ధి నా ధ్యేయంగా పనిచేస్తానని గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తానని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నూతన కౌన్సిలర్లును ఘనంగా సన్మానించిన మధిర ఆర్యవైశ్య సంఘాలు





**మధిర ప్రజా జ్యోతి** శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ మరియు ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, కమిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్గా ఎన్నిక కాబడిన కోనా దనికుమార్ , వార్డు కౌన్సిలర్ గా ఎన్నిక కాబడిన రంగా రూప గారికి ఘనంగా మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప సభ్యులు, మధిర పట్టణ మండల ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కమిటీ,వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్, వాసవి వనిత క్లబ్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని కోన దని కుమార్ దంపతులు, రంగా రూప దంపతులు ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఆర్యవైశ్యులు అన్ని సంఘాలు మాట్లాడుతూ మన ఆర్యవైశ్య సంఘం ఒకే తాటి మీద ఉండి ప్రతి సమస్యను పరిష్కరించుకోవలసిందిగా సభ ముఖంగా తెలియజేసినారు. సన్మాన గ్రహీతలు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోన దని కుమార్ కుమార్, 21 వ వార్డు కౌన్సిలర్ రంగారూప మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరూ మా గెలుపుకు తోడ్పాటు అయినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ మధిర అభివృద్ధి మా ధ్యేయం అంటూ చాయ శక్తుల కృషి చేస్తామంటూ తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు పేరుపేరునా ఆర్యవైశ్య కళ్యాణమండపం తరుపున ధన్యవాదాలు తెలియజేయుచున్నాము

# నేడు వైభవంగా గంగారంలో సమ్మక్క-సారక్క అంకమ్మ తల్లి జాతర

- మూడు రోజుల పాటు ఉత్సవాలు




**సత్తుపల్లి 22 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి)** మండలం పరిధి లోని గంగారం గ్రామం లో గల రాము గోవిందపురం లోని కొమ్మరం భీమ్ కాలని ,గ్రామంలో వెలసిన శ్రీ సమ్మక్క-సారక్క అంకమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఈ నెల సోమవారం నుండి 26వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ సర్వం సిద్ధం చేసింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకల కోసం గ్రామ మంతా పండుగ వాతావరణంలో ముస్తాబైంది. ప్రారంభమయ్య ఉత్సవాలుమొదటి రోజు సోమవారం మంగళవాయిద్యాలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలతో పాటు గండ దీపారాధన నిర్వహిస్తారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని హారతులు సమర్పిస్తారు.మంగళవారం భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు, హారతులు ఉంటాయి. సాయంత్రం భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి. బుధవారం అమ్మవార్లకు మహా పూజలు, హోమాలు, పొంగళ్ల నైవేద్యం సమర్పిస్తారు. అనంతరం భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుంది.ముగింపు రోజు గురువారం మధ్యాహ్నం 1 గంటకు జాతరలో ప్రధాన ఘట్టమైన “ఎడ్లు” (ఇందు) కార్యక్రమం నిర్వహిస్తారు.

**ఆధ్యాత్మిక గురువుల సమక్షంలో..**

ఈ మహోత్సవాలు గుడి పూజారి తిరుపతి నాగరాజు స్వామి ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ వేడుకలకు ఆధ్యాత్మిక గురువులు కూరం రవణ దేవుడమ్మ, ఎదురు నాగిరెడ్డి స్వామి, నాని గురువు చౌదరి, చెరుకుపల్లి శివ స్వామి, కాకర్ల గాయత్రి తదితరులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, వసతి, పారిశుధ్యం మరియు భద్రతా ఏర్పాట్లను గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పూర్తి చేశారు. పరిసర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

## విజయ్ బాబు ను కలిసిన కౌన్సిలర్ నసీమా షరీఫ్



**సత్తుపల్లి 22 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి ):** ఇటీవల ప్రకటించిన మున్సిపల్ ఎన్నికల ఫలితం లో గెలుపొందిన ఏడవ వార్డు నసీమ షరీఫ్ గెలిచిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ను మర్యాదపూర్వకంగా తన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ, ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై అభిమానంతోటి,మీ మీద నమ్మకం తోటి గెలిపించారు కాబట్టి స్వచ్ఛమైన పరిపాలన ప్రజలకు అందించి,ఏడవ వార్డు అభివృద్ధిలో ముందు ఉంచాలని తెలిపారు. ఆయనను కలిసిన వారిలో ఆంగోతు రామారావు,సూర్య,సారధి,స్వప్న, హమీద్ లు ఉన్నారు.

## గుండె హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి):** పట్టణంలోని ప్రముఖ కంటి డాక్టర్ జూపల్లి సీతారామారావు వారి తనయుడు జూపల్లి వెంగళరావు,స్నిగ్ధ వారి ఆధ్వర్యంలో గుండె హాస్పిటల్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఆదివారం స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి రోజు,రోజుకి కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చెందటం అదృష్టమని, ప్రముఖ డాక్టర్లు ఇలా హాస్పిటల్స్ నిర్మిస్తే,ఏ ఇబ్బంది ఉన్నా ఇక్కడ ప్రాబ్లం క్లియర్ అవుతుందని, దీని ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడతాయని, సమయం ఖర్చు,ఆదా అవుతుందని తెలియజేశారు. ప్రజలందరికీ మెరుగైన వైద్య సౌకర్యం అందించి, ఉత్తముమైన పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, గాదె చెన్నారావు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రముఖ డాక్టర్ లు పాల్గొన్నారు.

## జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి

- ఉద్యమకారులకు తామరపత్రం, 250 గజాల స్థలం కేటాయించాలి
- తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :** తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ తరహా లో పెన్షన్ రూ.25 వేల ను చెల్లించాలని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలం లోని కొత్తకొత్తూరు లో ఆదివారం ఉద్యమకారుల జేఏసీ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన వారిని గుర్తించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న వారికి తామర పత్రం ను అందించాలని కోరారు. ..ఎన్నికల సమయంలో ఇస్తానన్న హామీలను అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. 250 గజాల స్థలం, ఇంటి నిర్మాణం, ఉచిత రైలు, బస్సు, ఆరోగ్య భీమా, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ను గుర్తించి ప్రభుత్వం చిత్త శుద్ధి ని నిరూపించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కు ఉద్యమకారులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కాకామాను మల్లిఖార్జునావు, వడ్డె జగన్, మేకల వెంకటేశ్వర్లు, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, జీ.ఆంజనేయులు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మానుకొండ శ్రీనివాసరావు, బోయిన రామనాధం తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 68వ వర్ధంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొదటి విద్యాశాఖా మాత్యులు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది.ముందుగా స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,కొణతాల రామకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు జహీర్ భాయ్,కల్వకుంట్ల గోపాల్,కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్ కుమార్, ఏలూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ఆటల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన వేములకొండ అభిషేక్ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక కొనిజర్ల మండలం పెద్ద మున గాల గ్రామానికి చెందిన వేముల కొండ అభిషేక్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 20, 21 న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఊషు పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామానికి చెందిన వేములకొండ అభిషేక్ గౌడ్ సబ్ జూనియర్ కేటగిరీలో 48 కేజీల విభాగంలో (గోల్డ్ మెడల్) ప్రథమ బహుమతి మరియు 20వేల రూపాయలు నగదు బహుమతి కూడా సాధించడం జరిగింది.అభిషేక్ గౌడ్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఉషూ ఆటలో జాతీయ శిక్షకులు పి పరిపూర్ణాచారి దగ్గర శిక్షణ పొందుతూ ఉన్నాడు. అభిషేక్ గౌడ్ ఖమ్మం రోటరీ నగర్ లో ఖమ్మం పబ్లిక్ స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్నాడు అభిషేక్ గౌడ్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం పొందిగా పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ ,మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఖమ్మం జిల్లా డివైస్ ఓ అధికారి సునీల్ కుమార్, ఊషు క్రీడలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, గ్రామ పెద్దలు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

## ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్ సామ్రాట్ గుప్తాకు టిడబ్ల్యుజేఎఫ్ అండ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలంగాణ బ్రాడకాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడు సామ్రాట్ గుప్తాను టిడబ్ల్యుజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్ లు పరామర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యూనియన్ నాయకులు స్పందించి ఖమ్మంలోని భవాని హాస్పిటల్ కు తరలించి అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహింప జేశారు. వైద్యుల సూచన మేరకు ఆయన కుడి కాలుకు సాధారణ శస్త్రచికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకుని అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించాలని సూచించారు. ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా నాయకులు వంగ పుంగమ గౌడ్,కందర బోయిన నాగకృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని సామ్రాట్ గుప్తాను ఆసుపత్రికి తరలించడంలో సహకరించారు.అనంతరం శస్త్రచికిత్స పూర్తయ్యాక ఆయన నువైద్యుల సూచన మేరకు విశ్రాంతి కోసం తన నివాసానికి తరలించారు. జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి సామ్రాట్ గుప్త కు వైద్య సేవల సహకారం అందించిన జర్నలిస్టు మిత్రులను అభినందించారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ 2843) కుటుంబం ఎప్పుడూ ఐక్యంగా ఉండాలని,ఇలాంటి ప్రమాదకర ఘటనలు జరిగినప్పుడు పరస్పర సహకారం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మరియు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## వేల్పుల సైదులు మరణం తీరని లోటు

- ఇది కాదా స్నేహమంటే ఇది కాదా అభిమానం అంటే
- ఆపదలో ఉన్న వారికి అపర్ణ హస్తాలు అందిస్తున్న బీరోలు పూర్వ విద్యార్థులు



**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ):** బీరోలు గ్రామానికి చెందిన వేల్పుల సైదులు అకాల మరణం కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు తీవ్ర విషాదంలో మించింది. ముఖ్యంగా 2000 – 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రుని కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.చిన్ననాటి జ్ఞాపకాలు కలిసి గడిపిన లక్షణాలు గుర్తు చేసుకుంటూ సైదులు కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు.తమ స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా సైదులు కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడింది ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులు సుకన్య సమృద్ధి యోజన పథకం కింద రూ 52,550 రూపాయలు బ్యాంకులో జమ చేసి బ్యాంకు పుస్తకాన్ని భార్య పిల్లలకు అందించారు.భవిష్యత్తులో పిల్లల చదువులకు అవసరాలకు ఈనిది ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది కాదా స్నేహమంటే ఇది కాదా అభిమానం అంటే అని గ్రామస్తులు పేర్కొన్నారు ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తాలు అందిస్తుమానవత్వాన్ని చాటిన పూర్వ విద్యార్థుల చర్య బీరువాలు గ్రామంలో అపూర్వకట్టంగా నిలిచింది.సైదులు ఆత్మక శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని గ్రామస్తులు ప్రార్థించారు.

## ఫిజియోథెరపీ ద్వారా మెరుగైన వైద్య సేవలు





**కారేపల్లి,ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి:** దీర్ఘకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికీ ఫిజియోథెరపీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మిషన్ వర్క్ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకుడు న్యూరో రిహబ్ ఎడ్యుకేటర్ బాదావత్ రవి అన్నారు.సింగరేణి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం మండలానికి చెందిన ప్రముఖ వైద్యుడు బాదావత్ రవి(న్యూరో రిహబ్ ఎడ్యుకేటర్)ఆధ్వర్యంలో మిషన్ వాక్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గిరిజన నేత అజ్మీర వీరన్న పర్యవేక్షణలో నిర్వాహకులు బాధావత రవి సింగరేణి , భాగ్యనగర్ తండా సర్పంచ్లు మేదరి వీర ప్రతాప్(టోనీ), బానోత్ హీరాలాల్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి 350 మందికి పైగా రోగులు వైద్య చికిత్స చేయించుకుని వైద్యుల వద్ద నుండి,సూచనలు సలహాలు తీసుకున్నారు. పక్షవాతం వచ్చి అవయవాలు పని చేయని వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించే క్రమంలో ఫిజియోథెరపీ ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛంద సేవా సంస్థల వారు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఎటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో నాయకులు అడ్డగోడ ఐలయ్య, అజ్మీర వీరన్న, యాకుబ్ అలీ, తాజుద్దీన్, వైద్యులు కళ్యాణ్ శ్రీనివాస్, ఆదేశ్, వాలా, బాసిత్, సుమిత్, అకృత్ కుమార్, సామ్యూల్ రాజు, నతీష్, అను, సుమన్, మురళి, శివకుమార్, షాలోని, హాసరా, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి మీడియా టీం ఘన విజయం

- 90 రన్స్ లక్ష్యాన్ని 13ఓవర్లలో చేదించిన మీడియా టీం



**సత్తుపల్లి ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి లోని జేవిఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం టీ 20 క్రికెట్ మ్యాచ్ సీనియర్ జర్నలిస్టు బివి రామారావు(టివి 9) నేతృత్వంలో సత్తుపల్లి మీడియా వర్సస్ గంగారం బెటాలియన్ పోలీస్ టీం మధ్య స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో సత్తుపల్లి మీడియా టీం 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన బెటాలియన్ టీం ముందుగా బ్యాటింగ్ కు దిగి 15ఓవర్లకు 9 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది.బౌలింగ్ లో బేతి ఆనంద్ (బిఆర్కే), చీపు గంగాదర్ (టివి5), నిమ్మగడ్డ శ్రీకాంత్ (ప్రజా పక్షం) 2 వికెట్లు, లింగగిరి రామకృష్ణ(టి న్యూస్) 2 వికెట్లు, రాంబాబు(సివిఆర్ న్యూస్)2 వికెట్లు, దార్ల సురేష్ (బిగ్ టీవి) 3 వికెట్లు సాదించారు. అనంతరం 90 పరుగుల లక్ష్య చేధనకు దిగిన మీడియా టీం ఓపెనర్లు శ్రీకాంత్, బర్రె రామకృష్ణలు త్వరగా పెవిలియన్ కు చేరినా లింగగిరి రామకృష్ణతో కలిసి టీం కెప్టెన్ చీపు గంగాదర్ ఒక్కో పరుగు చేరుస్తూ మధ్యలో ఫోర్లు, సిక్సర్లతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. లక్ష్య చేధనకు 7 పరుగుల దూరంలో కెప్టెన్ గంగాదర్ అవుట్ కాగా,5వ నంబర్ బ్యాటర్ దార్ల సురేష్ మిగిలిన పని పూర్తి చేసి 13ఓవర్ల లో 90 పరుగులు చేదించి మీడియా టింకు విజయానందించారు.బ్యాటింగ్, బౌలింగ్ లో అద్భుతంగా రాణించిన లింగగిరి రామకృష్ణ ఆల్ రౌండర్ పాత్ర పోషించాడు. ఫిల్డింగ్ లో రవయ్య(10టివి), రాంబాబు(సివిఆర్), మారోజు అశోక్ (మహా న్యూస్),బర్ల రామారావు (టివి9), కలవకొలను సతీష్(జర్నలిస్ట్ టివి), రామారావు (ప్రైమ్9న్యూస్) లు రాణించారు, కీపింగ్ లో బర్రె రా మకృష్ణ(రాజ్ న్యూస్ )అద్భుతమైన క్యాచ్ల లు, స్టంపింగ్ తో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు.విజయం సాధించిన మీడియా టీంను విజయవాడ నుంచి వచ్చిన అంతర రాష్ట్ర క్రికెట్ క్రీడాకారులు అభినందించారు. అనంతరం సత్తుపల్లి సీనియర్ జర్నలిస్టు షేక్. ఖాదర్ బాబా(ఆంధ్ర ప్రభ) చేతు ల మీదుగా రన్నర్స్ టీమ్ బెటాలియన్ పోలీస్ క్రీడాకారులకు ట్రోఫీ ని అందించారు. సత్తుపల్లి మీడియా టీమ్ కు విన్నర్స్ ట్రోఫీ ను బహుకరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మీడియా తరుపున బీవీ రామారావు మాట్లాడుతూ సత్తుపల్లి మీడియా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.నిత్యం వార్తల సేకరణలో బిజీగా గడుపుతూ, ఉద్యోగరీత్యా పోలీసులు కూడా మానసిక ఒత్తిడికి గురికాకుండా క్రికెట్ ఆటతో ఆట విడుపుగా సరదాగా మానసిక ఉల్లాసం కోసం క్రీడలు చాలా దోహదపడతాయని, అందుకోసం క్రీడల్లో పాల్గొనేందుకు ఉత్సాహవంతంగా ముందుకు రావాలని సూచించారు.

## యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు

- వెబ్ సైట్ సమస్యలు పరిష్కరిస్తాం
- రామ్ నారాయణ కు హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి
- సమస్యలు పరిష్కరించాలని కోరిన టి యు డబ్ల్యు జే ఐ జే యు బృందం
- కేబుల్ చానల్స్, చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్లు కల్పించాలని విజ్ఞప్తి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్ సైట్, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటి కి టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ సారధ్యంలో ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, తమరు ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50% కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టుల్లో నెలకొందని పేర్కొన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయని, వెబ్ సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేలా లేవని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. వెబ్సైట్ ఫార్మేట్ సులభతరంగా లేదని ప్రస్తావించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషనర్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీ లో సభ్యులుగా తీసుకున్నారని, ప్రస్తుతం దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించడానినీ తప్పు పట్టారు. ఇది అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరిని నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. మా విన్నపాన్ని పరిశీలించి గతంలో అక్రిడేషన్ కమిటీలు ఏ విధంగా ఏర్పాటు చేశారో అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని రామ్ నారాయణ మంత్రిని కోరారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని,దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని, కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని వివరించారు. గతంలో వారు కార్డులు పొందినప్పటికీ , ఈసారి కార్డులు రావని ఆందోళన చెందుతున్నారని 20 నిమిషాల పాటు అన్ని అంశాలపై మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అక్రిడేషన్ వెబ్ సైట్ ను సరళీకరణ చేస్తామన్నారు. అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందని, జర్నలిస్టులు, సంఘాల నాయకులు ఆందోళన చెందరాదన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేగినాటి మాధవరావు,జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాలరావు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వార్డుల్లో తిరగండి... సమస్యలు తీర్చండి

- వారంలో ఐదు రోజులు రోజుకు రెండు గంటలు ప్రజల్లో ఉండాల్సిందే
- ఏదులాపురాన్ని రాష్ట్రం లోనే 'రోల్ మోడల్'గా తీర్చిదిద్దుతాం
- కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దిశానిర్దేశం
- మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఎన్నికల వరకే రాజకీయం. గెలిచిన తర్వాత ఏ పార్టీ వారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందే. పదవి అనేది అధికారం కాదు, బాధ్యత అని గుర్తించాలి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది..** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి నూతన ప్రజాప్రతినిధులకు తనదైన శైలిలో దిశానిర్దేశం చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుం డా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. "ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదు రోజులు, ఉదయం పూట రెండు గంటలు తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలి. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పని తీరు మెరుగుపడుతుంది" అని ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికినీరు నిలవకుండా చూడటం, నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.

**ఇందిరమ్మ ఇంటి వేడుకలో ఆత్మీయత...** అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగు పెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపి, ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. పేదల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శతాబ్ది వేడుకలలో ఫ్లాష్ మాబ్

- ఖమ్మం నగరంలో శాతబ్ది ఉత్సవాలు






**ఖమ్మం టౌన్,ప్రజా జ్యోతి:** ఖమ్మం శాతబ్ది ఉత్సవాలు జరుపు తున్న సంస్థ ఖమ్మం లోని గవర్నమెంట్ కాలేజీ లో మరియు సర్దార్ వలభాయ్ పటేల్ స్టేడియం లో శతాబ్ది వేడుకల ఫ్లాష్ మాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో ఫ్లాష్ మాబ్ కళాకారులు తమ నృత్యాలతో ప్రజలను ఉర్రూతలూగించారు అలానే శతాబ్ది ఉత్సవాలకు సం బంధించి ప్రజలను ఆసక్తికరమైన ప్రశ్నలను అడిగి వారికీ చిరు బహుమానాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమాల ద్వారా శాతబ్ది ఉత్సవాల గురించి నగర ప్రజలలో మ రింత ఉత్కంట కలిగింది ఈ కార్యక్రమంలో ఖమ్మం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ గ డ్డం సాధన్ పాల్గొని ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించారు శతాబ్ది వేడుకలు అసలు ఎవరివి అని ప్రజలు చాలా ఉత్సాహంతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోజూ ఒక యాపిల్ తినండి... ఎన్ని రోగాలకు చెక్ పెట్టొచ్చో చూడండి!!



యాపిల్ పండును రోజూ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అపారం. ఇవి పొటాషియం, ఫైబర్, విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని పెంచడం, బరువు తగ్గడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, మధుమేహాన్ని నియంత్రించడం మరియు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో యాపిల్ ప్రధాన పాత్ర పోషిస్తుంది.

**యాపిల్ వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ఉపయోగాలు:**

**గుండె ఆరోగ్యం:** యాపిల్ లోని పెక్టిన్ (ఫైబర్) చెడు కొలెస్ట్రాల్ (LDL)ని తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**బరువు నియంత్రణ:** తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ కలిగి ఉండటం వల్ల ఆకలిని నియంత్రించి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

**జీర్ణక్రియ మెరుగుదల:** ఇందులో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గించి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**మధుమేహం నియంత్రణ:** యాపిల్స్ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

**రోగనిరోధక శక్తి:** విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**చర్మానికి మేలు:** ఆయుర్వేదం ప్రకారం, యాపిల్స్ చర్మ వ్యాధులు, వాపు తగ్గడానికి తోడ్పడతాయి.

**దంతాల ఆరోగ్యం:** యాపిల్ తినడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది, ఇది దంతాల క్షయాన్ని తగ్గిస్తుంది.

**గమనిక:** చర్మం (తొక్క)తో సహా తినడం వల్ల ఎక్కువ పోషకాలు లభిస్తాయి, కానీ ఉడకబెట్టిన యాపిల్స్ కూడా జీర్ణక్రియకు మంచివి

## ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ లకు సన్మానం





**ఖమ్మం రూరల్,ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ సాయి గణేష్‌నగర్ లో మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా లు కప్పి,బొకేలు అందచేసి సన్మానించారు ఈసందర్భంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా వారిని సన్మానించామని పేర్కొన్నారు.ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించుటకు తన వంతు సాయం చేయాలని కోరినట్లు తెలిపారు ఈత నేర్చుకోవడానికి బాలికలు, మహిళలు కూడా వేసవిలో వస్తారని వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు బట్టలు మార్చుకోవడానికి ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, అధ్యక్షుడు కోదాటి గిరి, ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం,గౌరవ సలహాదారులు కనకం జనార్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా, బోయిన విశ్వనాథం, ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్,ఏ.యన్.ఆర్., దోనే నాగేందర్ రెడ్డి,పద్మనాభ రెడ్డి,నల్లు వెంకట్ రెడ్డి,కొలికపాక నాగేశ్వరరావు మద్ది నాగేశ్వరరావు పరమేష్ మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.